# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 1 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 6 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :1 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 6 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







## ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
## పీఆర్సీకి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం
- పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం
- 12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం
- సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం

- మిగతా 2లో



## మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం

- స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్
- ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా
- ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి

- మిగతా 2లో

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని, అందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029లోగా మరో మూడు మెగా డీఎస్సీలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని విజయవాడలో శనివారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాటకు కట్టుబడి 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. "సీబీఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సీబీఎన్" అని అభివర్ణించిన లోకేశ్, చంద్రబాబు నాయకత్వంలో గతంలో 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పని చేసేవాళ్లకే రాళ్ల

- మిగతా 2లో

# టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే భర్తీ చేయగలం

- ఉపాధ్యాయ దినోత్సవం
- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- సీఎంగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశానని వెల్లడి
- టెక్నాలజీ పెరిగినా గురువు స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని స్పష్టం
- చిన్నప్పుడు టీచర్ చేతిలో దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయ నియామకాలు అత్యంత కీలకమని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏళ్ల తరబడి సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు న్యాయం చేసేందుకు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి మెగా డీఎస్సీని నిర్వహించి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భక్తవత్సలం అనే గురువు చేతిలో తాను దెబ్బలు తిన్నానని చెప్పారు. అయితే, గురువుల వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. భారతీయ సంస్కృతిలో "మాతృదేవో భవ, పితృదేవో భవ" తర్వాత "ఆచార్య దేవో భవ" అని గురువుకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, వారిలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను, క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఒక ఉపాధ్యాయుడి స్థానాన్ని మరో ఉపాధ్యాయుడు మాత్రమే భర్తీ చేయగలరని చంద్రబాబు అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని పాఠాలే కాకుండా, బయటి ప్రపంచం గురించి కూడా

- మిగతా 2లో

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
# పీఆర్సీకి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

అమరావతి: ఏపీలో ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటుతో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై సీఎం చర్చించారు. అక్టోబర్ 1 నుంచి రెండు డీఏలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2022 నాటి సరెండర్ లీవ్‌లు జనవరిలో ఇవ్వాలని నిర్ణయించింది. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ వివరాలు వెల్లడించారు. సీఎం చంద్రబాబుతో ఉద్యోగ సంఘాల సమావేశం మంచి వాతావరణంలో జరిగిందని సూర్యనారాయణ తెలిపారు. పీఆర్సీతో పాటు రెండు డీఏలు, ఒక ఏడాది సరెండర్ లీవ్‌లు, రిటైరైనవారికి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ రీస్టోరేషన్, ఈహెచ్ఎస్ బకాయిలు ప్రతి నెలా ఒకటో తేదీన ట్రస్ట్‌కి చెల్లింపు తదితర సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉండాలని తాము కోరామని సూర్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఐఆర్ విషయంపై కొంత సమయం ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు.
అనంతరం ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ సానుకూల వాతావరణంలో సీఎంతో చర్చలు జరిగాయన్నారు. పొరుగు సేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా చేర్చాలని, గ్రామ సచివాలయ సిబ్బందికి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరామన్నారు. సీఎం ప్రకటనపై ఉద్యోగ సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎడిటర్ వ్యూ

## చంద్రబాబు జిల్లా పర్యటనలు కూటమి మధ్య కలతలు రేపుతున్నాయా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలు కూటమిలోని మిత్ర పక్షాల నేతల మధ్య విభేదాలు తెలెత్తేలా చేస్తున్నాయి. చంద్రబాబు నియోజకవర్గాల పర్యటనలో పనిచేయని అధికారులను సహజంగా హెచ్చరిస్తుంటారు. వారి పనితీరుకు మార్కులు కూడా వేస్తుంటారు. అలాగే ఎమ్మెల్యేలకు కూడా రేటింగ్ లు ఇస్తారు. కొందరు టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపైనే చంద్రబాబు గతంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే జనసేన ఎమ్మెల్యేను కూడా పనితీరు బాగాలేదని అనడంపై గ్లాస్ పార్టీలో ఒకింత అసహనం మొదలయింది. నియోజవర్గం ప్రజల ముందు తమ పార్టీ ఎమ్మెల్యేను అవమానించడమేంటని జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిధులు ఇస్తే నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని జనసేన నేతలు అంటున్నారు.

**నరసాపురం పర్యటనలో...**

కూటమిలో నరసాపురం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఉద్దేశించి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో చెప్పిన మాటలు ఆపార్టీలో అసంతృప్తికి కారణమయయాయి. "పనితీరు బాగోలేదు. మీరు, నియోజకవర్గ అధికారులు సక్రమంగా పనిచేయడం లేదు. జిల్లా మొత్తం పనితీరు బాగానే ఉంది, కానీ మీ నియోజకవర్గం మాత్రం బాగోలేదు. దాదాపు అన్ని అంశాల్లోనూ మీరు మైనస్‌లో ఉన్నారు. 25 సూచికల్లో 23 ప్రతికూలంగా ఉన్నాయి. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.ఎమ్మెల్యేగా మీరు తప్పనిసరిగా పనిచేయాలి. నరసాపురం నియోజకవర్గం వెనుకబడిపోయింది. సమస్యలను నా దగ్గరకు తీసుకురావడం మాత్రమే కాకుండా, ప్రజల సహకారంతో వాటిని మీరే పరిష్కరించాలి. నోడల్ అధికారిని మార్చి, చురుకుగా పనిచేసే అధికారిని నియమించండి." అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను జనసేన నేతలు తప్పుపడుతున్నారు.

**ముందు మీ పార్టీ ఎమ్మెల్యేను...**

ఒక ఎమ్మెల్యే పనితీరును ప్రజల సమక్షంలో బహిరంగంగా ప్రశ్నించడం మంచి పరిణామమే అయినా , ఇలాంటి మంచి సంప్రదాయాన్ని ముందుగా తన బావమరిది, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలోనో, లేదా దెందులూరు నియోజకవర్గంలో తాను ఏరికోరి తీసుకొచ్చిన తనకు అత్యంత ప్రీతిపాత్రుడైన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి నియోజకవర్గంలోనో ప్రారంభించి ఉంటే మరింత సమంజసంగా ఉండేదని కొందరు సోషల్ మీడియాలో అభిప్రాయపడుతన్నారు. ప్రజల ముందు ఎమ్మెల్యేల పనితీరుపై ప్రశ్నించే ఈ మంచి సంప్రదాయం అందరికీ సమానంగా వర్తిస్తేనే దానికి నిజమైన విలువ ఉంటుంది, కూటమికి మంచి జరుగుతుందని అంటున్నారు. జనసేన ఎమ్మెల్యేను ప్రజల ముందు ముఖ్యమంత్రి నిలదీయడాన్ని జనసేన నేతలు, ఆ పార్టీ కార్యకర్తలు తప్పుపడుతున్నారు. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట టీడీపీ నేతల పెత్తనం సాగుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అంటున్నారు.

## ఉక్రెయిన్‌పై దాడులకు విరామం - పుతిన్ ఆదేశం

- మొదటి పేజి తరువాయి

దౌత్య చర్చల కోసం అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ శనివారం (సెప్టెంబర్ 5) రష్యా చేరుకున్నారు.
అమెరికా ప్రతినిధుల రాక నేపథ్యంలో శనివారం నుంచి ఉక్రెయిన్?పై మూడు రోజుల పాటు దాడులను నిలిపివేయాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించారు. పుతిన్ ఆదేశాలతో రష్యా సైన్యం ఉక్రెయిన్?పై దాడులకు తాత్కాలిక విరామం ఇచ్చింది. మొదటగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ తాత్కాలిక కాల్పులు విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించాడు. అమెరికా ప్రతినిధులు రష్యా, ఉక్రెయిన్ దేశాలలో పర్యటించే సమయంలో తాము కూడా ఎలాంటి దాడులు చేయబోమని, రష్యా కూడా అదే రీతిలో స్పందించాలని కోరారు. ఉక్రెయిన్ ప్రతిపాదించిన తాత్కాలిక సీజ్ ఫైర్ ఒప్పందానికి తాజాగా రష్యా అంగీకరించింది. దీంతో ఇరుదేశాల మధ్య మూడు రోజుల పాటు యుద్ధం ఆగిపోనుంది.నాలుగున్నరేండ్లుగా సాగుతోన్న రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నాడు. ఇందులో భాగంగానే ఇరుదేశాల ప్రతినిధులతో దౌత్యపరమైన చర్చలు జరిపేందుకు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్?లతో కూడిన ప్రత్యేక బృందాన్ని రష్యాకు పంపాడు. అమెరికా టీమ్ యుద్ధం ముగింపు కోసం రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులతో చర్చలు జరపనుంది. మాస్కోలో పుతిన్‌తో చర్చలు ముగిసిన తర్వాత ఈ అమెరికా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఆదివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు చేరుకుని జెలెన్‌స్కీతో సమావేశం కానుంది.

## 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు

- మొదటి పేజి తరువాయి

దెబ్బలు తగులుతాయని, ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు తనపై విమర్శలు చేస్తున్నా పట్టించుకోనని అన్నారు. "ఓటమిని అంగీకరించడం అనేది నా డిక్షనరీలో లేదు. చిన్న చిన్న స్పీడ్ బ్రేకర్లు వస్తుంటాయి. కానీ నా లక్ష్యం ఒక్కటే.. అంగన్‌వాడీ నుంచి పీజీ వరకు 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న యూనివర్సిటీ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీపైనా మంత్రి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు కొత్త జవసత్వాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడా ఇదే..**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 117 కారణంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడి ప్రైవేటుకు వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను రద్దు చేసిందని, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి 'మోడల్ ప్రైమరీ స్కూల్' వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. దీని ఫలితంగా ఈ ఏడాది ఏకంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఈ ఘనత పూర్తిగా ఉపాధ్యాయులదేనని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయాల్లో పారదర్శకత కోసం 'లీప్ యాప్'ను తీసుకొచ్చామని, బదిలీల ప్రక్రియను కూడా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.

**ప్రతి విద్యార్థి ప్రాణం విలువైందే..**

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ విషాదకర ఘటనను ప్రస్తావిస్తూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి పక్కన కూర్చుని మాట్లాడిన ఓ విద్యార్థిని రెండు రోజులకే ఆత్మహత్య చేసుకోవడం తనను, ముఖ్యమంత్రిని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. "ప్రతి బిడ్డ ముఖ్యమే, ప్రతి ప్రాణం విలువైందే (ఎవ్రీ చైల్డ్ మ్యాటర్స్, ఎవ్రీ లైఫ్ మ్యాటర్స్). పిల్లల్లో ఏ చిన్న మార్పు కనిపించినా ఉపాధ్యాయులు గమనించాలి. వారిలో మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు. ఇందుకోసం త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఫెయిల్ (ఖీూ×ూ) అంటే 'ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్' అని పిల్లలకు నేర్పించాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగంపై చూపిస్తున్న శ్రద్ధను వివరిస్తూ, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, నాణ్యత పెంచాలని ఆదేశించారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఉదాహరణగా చూపుతూ, ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే అద్భుతాలు సృష్టించగలడని, విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దగలడని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు విద్యా పర్యటనలకు పంపి, అక్కడి ఉత్తమ విధానాలను ఇక్కడ అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం.. రెడ్ అలర్ట్ జారీ!

దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలను (ఎన్‌సీఆర్) శనివారం ఉదయం కూడా కుండపోత వర్షం ముంచెత్తింది. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమవడంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. వర్షాల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, విమాన సర్వీసులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.
భారీ వర్షాల నేపథ్యంలో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు పలు సూచనలు జారీ చేశాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల విమాన సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, ప్రయాణికులు తమ విమాన ప్రయాణ స్థితిగతులను ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించాయి.
రోడ్లపై నీరు నిలిచిపోవడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం పట్టవచ్చని హెచ్చరించాయి. అయితే, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలు ప్రస్తుతానికి సాధారణంగానే కొనసాగుతున్నాయని విమానాశ్రయ నిర్వహణ సంస్థ జీఎంఆర్ స్పష్టం చేసింది.నగర పరిధిలోని కన్నాట్ ప్లేస్ ఔటర్ సర్కిల్, గీతా కాలనీ, అక్బర్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. కన్నాట్ ప్లేస్‌లో మోటార్ల సాయంతో నీటిని తోడివేస్తున్నప్పటికీ, కొన్ని దుకాణాల్లోకి వర్షపు నీరు చేరింది. గ్రేటర్ నోయిడా, నోయిడా ప్రాంతాల్లోనూ భారీ వర్షపాతం నమోదైంది.
ఈ వర్షాల ప్రభావంతో ఢిల్లీ వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది. నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 24.8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. అయితే, ఆదివారం నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని, సెప్టెంబర్ 7 నుంచి కేవలం తేలికపాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## విద్యార్థులను తరగతి గదికే పరిమితం చేయకూడదు

- మొదటి పేజి తరువాయి

వారి దైనందిన జీవితాలపై కూడా టీచర్లు శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోతోందని.. ఈ సమయంలో ఉపాధ్యాయులే విద్యార్థులను సరైన దారిలో నడిపించాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల సమస్యను ప్రస్తావిస్తూ.. పిల్లలు ఏం చేస్తున్నారు, ఎలాంటి అలవాట్లు చేసుకుంటున్నారనే విషయాలను నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. "విద్యార్థులు స్క్రీన్ చూసే సమయాన్ని తగ్గించడం ప్రస్తుతం చాలా అవసరం. క్రీడలు, సృజనాత్మక ఆవిష్కరణలపై వారిలో ఆసక్తిని పెంపొందిస్తే.. ఫోన్‌కు దూరంగా ఉంచొచ్చు. అంతేకాదు, నూతన సాంకేతికతలపై వారికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. బోధనతో విద్యార్థుల్లో చాలా మార్పు తీసుకురావచ్చు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు. ప్రతి చిన్నారిలో ఒక ప్రతిభ ఉంటుంది. దానిని ఉపాధ్యాయులు గుర్తించి, ప్రోత్సహిస్తే వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరు. పిల్లలను తరగతి గదికే పరిమితం చేయకూడదు. వారిని బయటకు తీసుకువెళ్లి.. నిజ జీవిత నైపుణ్యాలు, సమాజ పరిస్థితులపై అవగాహన కల్పించాలి. సిలబస్‌తో పాటు నైతిక విలువలూ నేర్పాలి" అని మోదీ ఉపాధ్యాయులకు సూచించారు.

82 మంది ఉపాధ్యాయులకు అవార్డులు..

ఈ ఏడాది 82 మంది ఉపాధ్యాయులు (ఎఖఎష్రవతీం), విద్యావేత్తలు జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరిలో పాఠశాల విద్య అక్షరాస్యత శాఖ నుంచి 48 మంది ఉపాధ్యాయులు, ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్‌ల నుంచి 21 మంది అధ్యాపకులు.. నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత విభాగం నుంచి 13 మంది నైపుణ్య శిక్షకులు ఉన్నారు. పురస్కార గ్రహీతలు తమ బోధనా పద్ధతులు, అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ.. భారత్‌పై పాక్ కొత్త ఉగ్ర వ్యూహం

భారత్‌పై ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ మార్చుకుంటున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. నేరుగా పాక్ సంబంధాలు బయటపడకుండా కొత్త పద్ధతులను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ పూర్తిగా మార్చినట్లు అధికారులు తెలిపారు. పాక్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థల పాత ఉగ్ర మాన్యువల్స్‌ను వాడటం తగ్గించినట్లు సమాచారం. ఇవి భారత దర్యాప్తు సంస్థలకు బాగా పరిచయం కావడంతో దాడుల వెనుక పాక్ సంబంధాలను గుర్తించడం సులభమవుతుందని అధికారులు చెబుతున్నారు.ఇప్పుడు అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ పేరుతో ఉన్న మార్గదర్శకాలను విదేశాల్లోని హ్యాండ్లర్లు ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఇస్లామాబాద్, కరాచీ, రావల్పిండి నుంచి ఆదేశాలు వచ్చేవని చెప్పారు. ప్రస్తుతం సిరియా, ఇరాక్ వంటి ప్రాంతాల నుంచి హ్యాండ్లర్లు పనిచేస్తున్నట్లు తెలిపారు.భారత్‌లోని యువతను నేరుగా సంప్రదించకుండా సోషల్ మీడియా ద్వారా లక్ష్యంగా చేసుకుంటున్నారని అధికారులు వివరించారు. ముందుగా వ్యక్తుల ప్రొఫైల్స్‌ను గుర్తిస్తారు. ఆ తర్వాత పరిచయం పెంచుకొని నియామకం, మత ఛాందసవాదం వైపు మళ్లించడం, దాడులకు ప్రణాళిక రూపొందించడం జరుగుతున్నట్లు తెలిపారు.

**'లోన్ వుల్ఫ్' దాడులపై దృష్టి**

ఇలాంటి నెట్‌వర్క్‌ల ద్వారా 'లోన్ వుల్ఫ్' దాడులను ప్రోత్సహించాలని పాక్ ప్రయత్నిస్తున్నట్లు అధికారులు చెప్పారు. వీటికి పెద్ద మొత్తంలో డబ్బు, భారీ మాడ్యూల్స్ అవసరం ఉండవు. ఆన్‌లైన్‌లో ప్రభావితమైన వ్యక్తులు సొంతంగా దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. దీంతో దాడి వెనుక అసలు కుట్రదారులను గుర్తించడం దర్యాప్తు సంస్థలకు కష్టమవుతుంది.పాక్ ఇలా వ్యూహం మార్చుకోవడానికి 'ఆపరేషన్ సిందూర్' ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. మరోసారి అలాంటి ఆపరేషన్‌ను ఎదుర్కొనే పరిస్థితి పాకిస్థాన్‌కు లేదని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పాక్ ఉగ్ర మౌలిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని చెప్పారు. అంతర్జాతీయ సంస్థల ఒత్తిడి, ముఖ్యంగా ఎఫ్ఏటీఎఫ్ నిఘా కూడా పాక్ వ్యూహం మారడానికి మరో కారణమని తెలిపారు.
భవిష్యత్తులో భారత్‌పై జరిగే ఏ ఉగ్రదాడినైనా కేవలం సరిహద్దు దాటి జరిగిన ఉగ్ర చర్యగా చూడబోమని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. దాన్ని తమపై జరిగిన యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రకటించింది. దీంతో పాకిస్థాన్ తన ప్రమేయం బయటపడకుండా 'డినయబిలిటీ'కి (తిరస్కరణవాదం) ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## టీచర్ స్థానాన్ని మరో టీచర్‌తోనే భర్తీ చేయగలం

- మొదటి పేజి తరువాయి

నేర్చుకోవాలని, ఈ విషయంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.
గతంలో తాను సీఎంగా ఉన్నప్పుడు ఐటీ విప్లవానికి శ్రీకారం చుట్టానని, టెలికాం రంగంలో అప్పటి ప్రధాని వాజ్‌పేయి సహకారంతో కీలక సంస్కరణలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. దాని ఫలితంగానే హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా మారిందని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు సత్తా చాటుతున్నారని అన్నారు. అమెరికా, ఆసియా దేశాల అభివృద్ధికి జ్ఞానమే పునాది అని, రాబోయే 10-15 ఏళ్లలో భారత్ స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఒకప్పుడు సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఉండగా, ఇప్పుడు పోటీతత్వం పెరిగి విలువలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కొండా సురేఖ స్థానంలో ఎవరు?

కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించిన నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం కేబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రివర్గ విస్తరణ అంశం ప్రస్తావనకు రాలేదన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపైనే అధిష్ఠానంతో చర్చ జరిగిందని తెలిపారు.కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆపేందుకు ప్రయత్నించినా.. ఏఐసీసీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండటంతో నిర్ణయం జరిగిపోయిందన్నారు.

**ఇప్పట్లో విస్తరణ లేనట్లే!**

ప్రస్తుతం కేబినెట్ విస్తరణకు సంబంధించి హైకమాండ్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని పీసీసీ చీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఎప్పుడు విస్తరించాలనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయిస్తారని స్పష్టం చేశారు.తనకు మంత్రి పదవి దక్కుతుందంటూ జరుగుతున్న ప్రచారంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వార్తలపై తనకు ఎలాంటి సమాచారం లేదని తేల్చిచెప్పారు. దీంతో కొండా సురేఖ స్థానంలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న చర్చకు ఇప్పటికైతే స్పష్టత రాలేదు.

## మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం

- మొదటి పేజి తరువాయి

ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు.తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. లష్కరే కమాండర్ హతం

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం మధ్య కశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) కమాండర్ యాసిర్ హతమయ్యాడు. యూస్‌మార్గ్ అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.యూస్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారంపై నిఘా వర్గాల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో స్పెషల్ ఫోర్సెస్, 53 రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సంయుక్తంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ ప్రారంభించాయి. భద్రతా బలగాల రాకను గమనించిన ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ కాల్పుల్లో యాసిర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు.యాసిర్ గతంలో లష్కరే తోయిబాలోని సులేమాన్ మూసా గ్రూప్‌లో సభ్యుడిగా ఉండేవాడని, అయితే సుమారు ఏడాది క్రితం ఆ విభాగం నుంచి విడిపోయి సొంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. గత కొంతకాలంగా యూస్‌మార్గ్ పరిసర ప్రాంతాల్లో అతడి కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు.
యాసిర్ మృతి నేపథ్యంలో అతడి నెట్‌వర్క్, లష్కరే సభ్యులతో ఉన్న సంబంధాలు, అలాగే ఇటీవల జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడుల్లో అతడి ప్రమేయంపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. కాగా, 2025 పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారి అయిన సులేమాన్ మూసాను గతంలోనే భద్రతా బలగాలు హతమార్చిన సంగతి తెలిసిందే. కశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు చేపట్టిన ఆపరేషన్లలో యాసిర్ ఎన్‌కౌంటర్ కీలక విజయమని అధికారులు పేర్కొన్నారు.

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు.మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు

అల్లూరి జిల్లా సైబర్ సెల్ సోషల్ మీడియా సిఐ వెంకటరమణ, స్థానిక ఎస్సై పి నాని.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 05.** రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ నివారణపై జిల్లా సైబర్ సెల్ సోషల్ మీడియా సిఐ వెంకటరమణ స్థానిక ఎస్సై పి నాని ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండల వారపు సంతలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైబర్ సెల్ సోషల్ మీడియా సీఐ వెంకట రమణ మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై అవగాహన కలిగి ఉండాలనీ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించరాదని, వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, నకిలీ లోన్ యాప్‌లు, పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు సలహాలు అందించారు. సోషల్ మీడియాలో నకిలీ వార్తలు, అకౌంట్ హ్యాకింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు డ్రగ్స్, మాదకద్రవ్యాల రవాణాకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి



- విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడమే వారికి లభించే గొప్ప గుర్తింపు: ఎం.పీ భరత్
- విద్యారంగంలో విశాఖను నంబర్-1గా నిలపాలి
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 05 :** ఉపాధ్యాయుల సేవలను ఎన్ని అవార్డులతో సత్కరించినా వారి కృషికి సరితూగదని, విద్యార్థుల జీవితాలను తీర్చిది ద్దడమే ఉపాధ్యాయులకు లభించే గొప్ప గుర్తింపు అని ఎంపీ భరత్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకు ని విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో శుక్రవారం జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎంపీ భరత్, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖ ర్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎంపీ భరత్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం అదనపు సమయం కేటాయిస్తూ బాధ్యతకు మించి పనిచేస్తున్న ఉపా ధ్యాయులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుం డటం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నా రు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యా యులను గుర్తించేందుకు నాణ్యతాపరమైన ప్రమాణాలు అవసరమని తెలిపారు. తన జీవితంలో ఎంతోమంది గొప్ప ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు.

ఎంపీలాడ్స్ నిధుల వినియోగంలో విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళికాబద్ధంగా ఈ రెండు రంగాల అభివృద్ధికి నిధులను వినియోగిస్తున్నామని ఎంపీ భరత్ వెల్లడించారు.

ప్రతి విజయం వెనుక ఉపాధ్యాయుడి కృషి

జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ ఉపాధ్యా యుల సేవలకు కొలమానం లేదని, వారి సేవలు వెలకట్ట లేనివని అన్నారు. తన తల్లి విజయ భారతి కూడా ఉపాధ్యా యురాలేనని, ఆమె రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డులు అందుకున్న సందర్భాల్లో తాను పక్కనే ఉన్నానని గుర్తు చేసుకున్నారు. ఆ జ్ఞాపకాలు తనకు ఇప్పటికీ మధురస్మృతు లేనన్నారు. తన జీవితంలో ఎంతోమంది ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలిచారని, వారిలో ఇద్దరు ఉపాధ్యాయు లు నేర్పిన విలువలు ఇప్పటికీ తనకు గుర్తున్నాయని తెలి పారు. ప్రతి వ్యక్తి విజయం వెనుక తప్పకుండా ఒక ఉపాధ్యా యుడి కృషి ఉంటుందని పేర్కొన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఇష్టమైన విద్యార్థిగా ఉండా లని ఎప్పుడూ తపించేవాడినని, ఐఏఎస్ అధికారి కాకపోయి ఉంటే తప్పకుండా ఉపాధ్యాయ వృత్తినే ఎంచుకునేవాడినని కలెక్టర్ తెలిపారు. కేవలం కరిక్యులమ్‌ను పూర్తి చేయడానికే పరిమితం కాకుండా ఉత్తమ బోధనా విధానాలను అవలం బిస్తే ఆశాజనక ఫలితాలు సాధించవచ్చన్నారు. ఉపాధ్యాయ వ్యవస్థకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచస్థాయి గుర్తిం పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్తమ విద్యా విధానాలు, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. యూరప్, అమెరికా వంటి దేశాల్లో ఉపాధ్యాయులకు లభిస్తున్న గౌరవం మన దేశంలోనూ దక్కేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగంలో విశాఖపట్నం నంబర్-1గా నిలవాలని ఆకాం క్షించారు. 'వైజాగ్ బ్రాండ్ టీచర్లు' తయారు కావాలని, ఇందు కు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. 'బడికి స్కూల్' విధానాన్ని అమలు చేస్తున్నామని, రాజూస్రా కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. విశాఖను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ అవసరాలను తీర్చగల స్థాయిలో విశాఖ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అవార్డులతో సత్కరించారు.

# సెల్లుంపుట్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



- ఉపాధ్యాయులను సత్కరించిన విద్యార్థులు గ్రామస్తులు.
- పాఠశాల ఉపాధ్యాయుడు ఎమ్ ధర్మారావు, ఆర్ కామేశ్వరరావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 05.** ముంచంగిపుట్ మండల పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెల్లుంపుట్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్లుం పుట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పాఠశాల ఉపాధ్యాయులు మొశ్యా. ధర్మారావు, రెయ్యల కామేష్ లకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ఆద్యంతం విద్యార్థినులు కవిత, కనకమహాలక్ష్మి, నందినిక వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. పాఠశాలను చక్కటి క్రమశిక్షణతో విద్యార్థులకు నేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అనునిత్యం ఉపాధ్యాయులు తపన పడు పడుతుంటారని, వారి నిరంతర కృషి ఫలితంగానే ఈరోజు పాఠశాల చక్కటి పూల మొక్కలు, కిచెన్ గార్డెన్, బోధనాభ్యసన సామగ్రి, సౌకర్యాలతో గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకి నూతన వస్త్రాలు చిరు కానుకగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామస్తులు దోనమ్మ, రుకునా, మోహన్, పార్వతి లు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. పాఠశాల ఉన్నతికి తమ వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని తెలియపరిచారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి పేరెంట్స్ కమిటీ, బోధనేతర సిబ్బంది అందరి సహాయ సహకారాలతో తమ వంతు కృషి చేశామని మీ అందరి సహాయ సహకారాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వేషధారణలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగిహేమ సాయి ప్రసన్న అందర్నీ ఆశ్చర్యపరిచాడు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటర్ కె మోహన్ విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్లలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీలో,గ్రామ సభ పై స్పష్టత ఏది?

- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన గ్రామసభ పై లోకాయుక్తలో కేసు.
- పేసా కమిటీ నాయకుల సంఘం మండలాధ్యక్షుడు రామకృష్ణ.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 5.** చింతపల్లి మండల కేంద్రం పెంటపాడు లో పంచాయతీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన గ్రామసభ పై లోకాయుక్తలో కేసు వేస్తున్నట్లు పెస కమిటీ నాయకుల మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పెస కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెస కమిటీ నాయకుల మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో పెస చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పంచాయతీ పరిధిలో జనాభా ప్రాతిపదికన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎన్నికలను సకాలంలో పూర్తి చేసిందన్నారు. పెస కమిటీ నాయకుల హక్కులు విధులపై ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చిందన్నారు. అయితే ఆగస్టు 25వ తేదీన అంతర్లలో నల్ల రాయి క్వారీ నిర్వహణ అనుమతుల కోసం మైనింగ్ శాఖ ఆదేశాలతో పంచాయితీ అధికారులు అత్యంత రహస్యంగా గ్రామసభ నిర్వహించారు అన్నారు. పె సా చట్టం ప్రకారం గ్రామసభ సమాచారం కమిటీ సభ్యులు గిరిజనులకు తెలియజేయవలసిన అవసరం ఉన్నప్పటికీ తెలియజేయలేదన్నారు. వారం రోజుల ముందుగా పత్రికా ప్రకటన దండోరా వేయించాల్సిన అవసరం ఉన్నప్పటికీ దండోరా వేయించలేదన్నారు. పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి ఏకపక్షంగా నిర్వాహకులతో కుమ్మక్కై నల్లరాయి క్వారీ నిర్వహణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. ఈ మేరకు రహదారుల నిర్మాణాలకు నల్లరాయి అవసరం అవుతుందన్నారు. దీన్ని పెస కమిటీ గిరిజనులు వ్యతిరేకించడం లేదన్నారు. పంచాయతీ ప్రత్యేక అధికారి కార్యదర్శి నిబంధనలకు తూట్లు పొడుస్తూ గ్రామ సభ నిర్వహించడానికి ఖండిస్తున్నామన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామన్నారు. అలాగే లోకాయుక్తలోను కేసు వేస్తున్నామన్నారు. కలెక్టర్ నిబంధనల కు విరుద్ధంగా నిర్వహించిన గ్రామసభ తీర్మానాన్ని రద్దుచేసి బాధ్యులైన కార్యదర్శి ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో గిరిజనులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పేసా కార్యదర్శి ముత్యం సత్యనారాయణ, టిడిపి నాయకులు చిన్నబాబు, గాంధీ పడాల చిన్న గోవింద్ పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# విద్యాబోధనలో విశిష్ట సేవలకు కే. సుమిత్రాకు పురస్కారం

## కలెక్టర్ టి. నిశాంతి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందజేత

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గూడెంకొత్తవీధి మండలం రింతాడ జి.పి.డబ్ల్యూహెచ్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కే. సుమిత్రా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. పాడేరులో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి చేతుల మీదుగా ఆమె అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కే. సుమిత్రాను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. భానుమూర్తి రాజు, ఉప సంచాలకులు బి.బి.కె. పరిమళ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి సేవలో రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్



శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్రను ప్రారంభించిన ఎంపీ విజయ్

**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 05 ) :**ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శ్రీ సత్యసాయి సేవా సమితి, శారద నగర్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన 'శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని' రథయాత్ర శనివారం ఉదయం నర్సీపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ విజయ్, ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ విశేష పూజలు నిర్వహించి యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఈ యాత్ర ఐదు రోడ్ల సెంటర్, కృష్ణ బజార్, మెయిన్ రోడ్ మీదుగా కనకదుర్గ గుడి వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాయల పద్మావతితో పాటు సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఎంపీ విజయ్ మాట్లాడుతూ ఈ రథయాత్రను ప్రారంభించడం బాబా సంకల్పమని ఆనందం వ్యక్తం చేశారు. 90వ దశకంలో పుట్టపర్తికి వెళ్లి తండ్రి భుజాలపై కూర్చుని బాబాను దర్శించుకున్న మధుర స్మృతులను ఆయన గుర్తుచేసుకున్నారు. బాబా సేవా భావం నేటి తరానికి ఎంతో అవసరమన్నారు. అనంతపురం ప్రజల కోసం వందల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు నిర్మించడం, పుట్టపర్తిలో ఉచిత విద్య, వైద్యం అందించడం బాబా గొప్పదనానికి నిదర్శనమని, విదేశాల్లోనూ ఆయనకు ఎంతోమంది భక్తులు ఉన్నారని కొనియాడారు. ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేని 'సాత్విక దానం' ప్రాముఖ్యతను బాబా చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితోనే తమ తల్లి పద్మావతి గారు 2016 నుంచి నర్సీపట్నంలో ప్రతి సోమవారం నిరంతరాయంగా అన్నదానం చేస్తున్నారని విజయ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత దానం చేయాలని పిలుపునిస్తూ, రథయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## వెన్నుపోటు పార్టీకి గిరిజన గడ్డపై చోటు లేదు

- స్థానిక ఎన్నికల సమరానికి శంఖారావం
- గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం.. నాయకులకు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు దిశానిర్దేశం




**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 05**: ప్రజలకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు కొత్తకాదని, గిరిజన ప్రాంతాల్లో వెన్నుపోటు ప్రభుత్వానికి ఎలాంటి స్థానం లేదని పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు.జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన పార్టీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు.పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించిన విధంగా ఎక్కడా పార్టీ అభ్యర్థులు పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరగకుండా చూడాలని అన్నారు. పదవుల కోసం ఆశావహులు ఎక్కువగా ఉన్నప్పటికీ, సామాజిక వర్గాలు, స్థానిక రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి గెలిపించేందుకు నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన ప్రాంతాల్లో బలంగా ఉందని, నాయకుల మధ్య సమన్వయం అత్యంత అవసరమన్నారు. ప్రతి ఆశావహుడికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, అయితే ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని, వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దె దించే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు "వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన" అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, పాడేరు నియోజకవర్గ పరిశీలకులు ఏడువాక సత్యారావు, మాజీ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకున్నది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే

- ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చేది తక్కువ.. చెప్పుకునేది ఎక్కువ
- వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 05**:గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గూడెంకొత్తవీధి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులకు సుమారు రూ.36 లక్షల మేర ప్రయోజనాలు అందించి ఆర్థికంగా ఆదుకున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ తెలిపారు.మాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఆధ్వర్యంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇచ్చేది తక్కువగా ఉండి, ప్రచారం మాత్రం ఎక్కువగా చేసుకుంటోందని బొబ్బిలి లక్ష్మణ్ విమర్శించారు. వాస్తవాలను వక్రీకరించి, అసత్య ఆరోపణలు చేస్తూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలను రైతులు, ప్రజలు గుర్తుంచుకున్నారని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వ్యవహారాలపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని బొబ్బిలి లక్ష్మణ్ హితవు పలికారు.

## డొకులూరు ప్రమాద క్షతగాత్రులకు వైసీపీ నేతల పరామర్శ

- వైద్యుల సూచనలు పాటిస్తూ ధైర్యంగా ఉండాలని సూచన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ డొకులూరు గ్రామానికి చెందిన వారు ఇటీవల బొలెరో వాహన ప్రమాదానికి గురై పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గూడెంకొత్తవీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ ధైర్యంగా ఉండాలని క్షతగాత్రులకు సూచించారు. ప్రమాదం జరిగిన తీరును, బాధిత కుటుంబాల పరిస్థితిని కూడా నాయకులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు వసుపరి తిమోతి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వనపల రాజేష్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబుతో పాటు వైసీపీ నాయకులు లమ్మసింగి రమేష్, కంకిపాటి నారాయణ, పొత్తూరు గంగరాజు, దేశెట్టి రాంబాబు, అరికట్ల అంజి, రాజారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వి. అరుణకుమారి.




ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెమొంటో, ప్రశంసా పత్రం అందజేత.

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 5.** మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు, అన్నిఉపాధ్యాయ సంఘాలు కలిసి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన వసుపరి అరుణకుమారిని పూలమాలవేసి, దుస్సాలుగా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మెమెంటోను, ప్రశంసా పత్రాలను అందించారు. గత ఏడాది పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల దాగివు న్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడంలో విశేష కృషి చేసినందుకుగాను విద్యాసంఘాలు ఈ ఎంపికను నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధి ప్రకారంగా మండలంలో 40 మంది ఉపాధ్యాయులకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు, సమాజానికి పనికి వచ్చి పౌరులుగా తీర్చిదిద్దడం తమ బాధ్యత అన్నారు. ఈ ఉత్తమ సత్కారాలతో తమ బాధ్యత మరింత పెరిగిందని, ఆ దిశగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తమ శాయశక్తుల పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పి. వి. వి.ప్రసాద్ , బోడం నాయుడు, ఉపాధ్యాయులు కుడుముల వెంకటరమణ, యు వి గిరి, బౌడు గంగరాజు, కే మచ్చలింగం, డి శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.

- చింతపల్లి డి.ఎస్.పి సిహెచ్ తిరుపతిరావు.

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 5.** గంజాయి రవాణా సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చింతపల్లి డివిజనల్ పోలీస్ అధికారి ( డి.ఎస్.పి ) సిహెచ్ తిరుపతిరావు అన్నారు. శనివారం మండలంలోని చౌడుపల్లి గ్రామంలో ప్రజల్లో అవగాహన నింపేందుకు వీడియో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా మహిళల భద్రత కొరకు రోడ్డు భద్రత కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూనే దృశ్య ప్రదర్శనలు ( వీడియోల) ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉజ్వలమైన భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని భార్య పిల్లలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ను ధరించి ప్రయాణించాలని, విధిగా



వాహనాలకు సంబంధించిన పత్రాలు అన్నీ ఉండాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని హితవు పలికారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులతో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్ జి.వీరబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు గ్రామాల కల నెరవేరింది.



- తారు రోడ్డు శంకుస్థాపనతో.
- హుకుంపేట మండలం కామయ్యపేట పంచాయితీలో 3.కోట్ల రూపాయలు బీటీ రోడ్ నిర్మాణాన్ని నాంది.

**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 5** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కామయ్యపేట గ్రామ పరిధిలో అరకు ఇంచార్జ్ ఏపీ.స్ ఏపీఎస్ఆర్టీసీ రిజనల్ చైర్మన్ సీయ్యారి. ధోన్ను దొర ఆదేశాల మేరకు హుకుంపేట నుండి వయా మోట్టుజోరు కామయ్యపేట వరకు దాదాపు మూడు కోట్ల రూపాయల.వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సిరగం సూర్యకాంతం ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు గ్రామల అభివృద్ధికి హార్దిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు స్థానిక ప్రజల ఎన్నో ఏళ్లుగా కామయ్యపేట పంచాయతీ పరిధిలో ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణం ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి అరకు నియోజకవర్గం ఐ.టీడీపీ అధ్యక్షులు జన్ని.వెంకటరమణ, సిరగం సూర్యకాంతం సాగరి.సత్యవతి, పల్టా సింగి.కామేష్,సమరెడ్డి. కొండలరావు, వంతల.గాసన్న, మజ్జి. మూర్తి.బాలకృష్ణ, సిదరి. సుధాకర్, సోవేరి సురేష్, పర్దని. సురేష్ వంతల.మోహన్. కొరనారాయణ కొండబాబు,ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు అధికారులు గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అమరావతి ఛాంపియన్‌షిప్ కప్‌లో రోహిణికి స్వర్ణ పతకం



**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 05) :** అమరావతి ఛాంపియన్‌షిప్ కప్ బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నానికి చెందిన మహిళా బాక్సర్, హోంగార్డ్ చక్రాంతి రోహిణి (౦80 కేజీల విభాగం) స్వర్ణ పతకం సాధించింది. పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తూనే బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం పట్ల నర్సీపట్నం టౌన్ సీఐ గఫూర్ ఆమెను అభినందించారు. రోహిణిని ఎప్పటినుంచో సీఐ గఫూర్, ఏఎస్ఐ కృష్ణమూర్తి, ఇతర పోలీస్ సిబ్బంది క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారని నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు తెలిపారు. వారి ప్రోత్సాహంతోనే తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కూడా రోహిణిని పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ కప్‌లో స్వర్ణ పతకం సాధించిన రోహిణికి సీఐ గఫూర్ చేతుల మీదుగా ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఉద్యోగ విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ సమయం దొరికినప్పుడల్లా నింజాస్ అకాడమీకి వచ్చి బాక్సింగ్ శిక్షణ తీసుకుంటూ రోహిణి తన ప్రతిభను మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు. క్రీడల్లో రోహిణి ప్రతిభను గుర్తించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) తరఫున ఆమెకు రూ.20 వేల నగదు పురస్కారం కూడా అందించనున్నట్లు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. విధులు నిర్వహిస్తూనే క్రీడల్లో రాణిస్తూ స్వర్ణ పతకం సాధించిన రోహిణిని పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, నింజాస్ అకాడమీ ప్రతినిధులు అభినందించారు.

## వాహన చోదకులు విధిగాట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...!

భీమవరం చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన కొయ్యూరు సీఐ




**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 5:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని భీమవరం చెక్ పోస్ట్ వద్ద శనివారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులతో మాట్లాడుతూ తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని దానితోపాటు బండి యొక్క పత్రాలు సరిగ్గా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే బండి సీజ్ చేసి తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వైసీపీలో చేరిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు

**✷ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న టీడీపీ నేతలు**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** గూడెంకొత్తవీధి మండలం లకవరపేట పంచాయతీ తూరుమామిడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు సమక్షంలో వారు వైసీపీ తీర్థం పుచ్చుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తెలిపారు. టీడీపీకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కంకిపాటి మోహన్‌రావు పడాల్, మాజీ ఉపసర్పంచ్ కంకిపాటి బుజ్జి పడాల్, కంకిపాటి చిరంజీవి పడాల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం జీకే వీధి మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, మాజీ ఎమ్మెల్యేలు భాగ్య లక్ష్మి,శెట్టి పాల్గుణ లకవరపేట మాజీ సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, జీకే వీధి మాజీ జెడ్పీటీసీ సభ్యులు మచ్చల మత్యరాజు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు వసుపరి తిమోతి, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, మండల కార్యదర్శి పొత్తూరు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కొయ్యూరు మండలంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చెయ్యండి సార్...!

**✷ జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ తో ఎంవివి భేటీ...**

**✷ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలి: ఎం.వి.వి. ప్రసాద్**



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** మండలంలోని 33 పంచాయతీల ప్రజలు గ్యాస్ కొరత కారణంగా కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం కొయ్యూరు మండలానికి చింతపల్లి నుంచి గ్యాస్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, రవాణా పరంగా ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగా వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందడం లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో మండలంలోని ప్రజలు గ్యాస్ కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు శనివారం మండల ప్రజల తరఫున ప్రస్తుత జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ని కలిసి, కొయ్యూరు మండల కేంద్రంలోనే గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.

ప్రజల సమస్యపై కిడారి శ్రావణ్ కుమార్ సానుకూలంగా స్పందించి, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి కొయ్యూరు మండల కేంద్రంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ప్రసాద్ తెలిపారు.

కొయ్యూరు మండలంలోని 33 పంచాయతీల ప్రజలకు గ్యాస్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా గ్యాస్ గోడౌన్ ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఎం.వి.వి. ప్రసాద్ కోరారు.

## కొయ్యూరు సిఎహెచ్ఎస్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...!

**✷ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ప్రముఖులు**



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** కొయ్యూరులోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల– (1) లో జాతీయఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

మాజీ జిసిసి చైర్మన్ రాష్ట్ర కార్యదర్శిఎం వి వి ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి విలువలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు అయిన గంప సింహాచలం, పలాస ఈశ్వరమ్మ, సాగిన కృష్ణకుమారి, గొల్లపల్లి రాజశేఖర్, మధ్య సత్యవతి, గొడ్డేటి దాలమ్మ, కే .మంగ ఉత్తమ ఉపాధ్యాయులు ను ఎం వి వి ప్రసాద్, తాసిల్దార్ ప్రసాదరావు విద్యాశాఖ అధికారి సింహాచలం వారిని సత్కరించి అవార్డులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యతో పాటు విలువలు నేర్పే గుడి ప్రభుత్వ బడి

**శ్రీ అచ్యుత రామ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 5:**ప్రభుత్వ బడి – విలువల ఒడి, ఉండాల్సిన గుడి అనే నినాదంతో విద్యతో పాటు ఉత్తమ విలువలను అందిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపుతున్న 30వ వార్డు అఫీషియల్ కాలనీలోని శ్రీ అచ్యుత రామ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 30వ వార్డు టీడీపీ అధ్యక్షులు డొక్కర రమణ (సీఎం) పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులను దీవించి, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,పాల్గొన్నారు.

## అద్దరవీధిలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 5:** జీకేవీధి గ్రామపంచాయతీ పరిధిలోని అద్దరవీధి గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్ర బలరాం, టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కాలి మహేష్, గుంట బుజ్జిబాబు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అంపురంగి ఈశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జి అంపురంగి అప్పన్న, సీనియర్ నాయకులు మొట్టడం పెదబాలరాజు, బేరరాజు, బండి అప్పారావు, గ్రామానికి చెందిన తెలుగు మహిళలు పాల్గొన్నారు.

### నాతవరం మోడల్ ప్రైమరీ స్కూల్‌కు డిజిటల్ క్లాస్‌రూమ్ పరికరాల వితరణ......



**✷ రూ.1.20 లక్షల విలువైన కంప్యూటర్, ప్రొజెక్టర్ అందజేత....**

**✷ వీజూ కార్యాలయానికి మరో కంప్యూటర్ విరాళం......**

**✷ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం...**

**✷ టిడిపి యువ నేత చీ=× బ్రదర్స్ శెట్టి సతీష్...**

**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 5):**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాతవరం మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో చీ=× శెట్టి సతీష్, స్వామి నాయుడు బ్రదర్స్ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటుకు రూ. 1.20 లక్షల విలువైన కంప్యూటర్, ప్రొజెక్టర్‌ను శనివారం విరాళంగా అందజేశారు. అలాగే నాతవరం వీజూ కార్యాలయానికి మరో కంప్యూటర్‌ను అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వీజూ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది సమక్షంలో ఈ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన అందించడంతో పాటు, పాఠ్యాంశాలను మరింత సులభంగా అర్థం చేసుకునేలా డిజిటల్ క్లాస్‌రూమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా ఆధునిక విద్యా వనరులు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు సతీష్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు,సృజనాత్మక ఆలోచనా విధానం పెంపొందించేందుకు డిజిటల్ విద్య ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. నాతవరం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు చీ=× బ్రదర్స్, ఖూ= టీం,పైల వెంకు నాయుడు సన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల,డిజిటల్ విద్యా సౌకర్యాల కల్పన,విద్యార్థులకు అవసరమైన సాంకేతిక వనరుల అందుబాటు వంటి అంశాలపై భవిష్యత్తులోనూ సహకారం కొనసాగిస్తామని వెల్లడించారు.

విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలుస్తున్న చీ=× బ్రదర్స్,ఖూ= టీం, పైల వెంకు నాయుడు సన్స్‌ను వీజూ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,టిడిపి మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు శెట్టి లోవ,మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ,కామిరెడ్డి వరహాల బాబు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది, స్థానిక ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా దొండ కాళేశ్వరరావు

**జిల్లా కలెక్టర్ టి. నిశాంతి చేతుల మీదుగా అవార్డు ప్రదానం**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండల కేంద్రంలోని ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొండ కాళేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు పాల్గొని దొండ కాళేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## శారదనికేతన్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**✷ సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలు కొనియాడిన విద్యా కమిటీ చైర్మన్ కొర్ర త్రినాథ్.**

**✷ శారద నికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 05.**మండల కేంద్రంలోని శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ.. పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు లర్పించారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 5న గురుపూజ దినోత్సవం ఆనవాయితీగా జరుపుకుంటున్నామని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సంత్సరం సెప్టెంబర్5న తమిళనాడు తిరుత్తరణిలో తండ్రి సర్వే పల్లి రామస్వామి, తల్లి సీతమ్మలకు జన్మించారన్నారు. సర్వేపల్లి గొప్ప విద్యావేత్త, గొప్ప మేధావి, రాజనీతి శాస్త్రంలో దిట్ట , విశ్వవిద్యాలయలలో ప్రోపెసర్ గా, ఛాన్సలర్ గా అనేక ఉన్నత స్థాయిలో నిబద్ధతతో సేవలు అందించారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం అనంతరం మొట్ట మొదటి ఉప రాష్ట్రపతిగా అలాగే భారత దేశానికి రెండోవ రాష్ట్రపతిగా పదవీ చేపట్టారని తెలిపారు. అలాగే పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కె త్రినాథ్ మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప మేధావి, పరిపాల దక్షుడు ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ రాష్ట్ర పతి వరకు అత్యున్నత విలువలతో కూడిన పీఠనీ అధిరోహించారని ఆయన కొనియాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు చిరు కానుకలు అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం శారద నికేతన్ మేనేజ్మెంట్ తరుపున టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాప్ కు చిరుకానుకాలను పాఠశాల విద్య కమిటీ సభ్యులు కె.త్రినాథ్ చేతుల మీదుగా స్టాఫ్ అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఎస్ దొన్ను, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## నాతవరం మండలం లో'ఆపరేషన్ వజ్రప్రహార్'.....

* 150 ఇళ్లలో పోలీసుల మెగా కార్డన్ అండ్ సెర్చ్..........



**నాతవరం, పెన్ పవర్ (సెప్టెంబర్ 5):** మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా నాతవరం మండలంలోని సరుగుడు,హాసనగిరి గ్రామాల్లో పోలీసులు భారీ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో సుమారు 150 ఇళ్లను,400 మంది వ్యక్తులను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 30 బైకులు,2 ఆటోలు,ఒక ట్రాక్టర్‌తో పాటు 180 ఎంఎల్ పరిమాణం గల 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.అలాగే ఏడుగురికి గంజాయి రాపిడ్ టెస్ట్‌లు నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆపరేషన్‌లో ఒక సీఐ,7 మంది ఎస్‌ఐలు,62 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ రేవతమ్మ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 లేదా 100/112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నాతవరం పోలీసుల సన్మానం.....



**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 5):** గురుపూజోత్సవం సందర్భంగా నాతవరం ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నాతవరం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పాఠశాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, నైతిక విలువల పెంపొందింపునకు అంకితభావంతో కృషి చేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను పోలీసుల తరఫున శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఖ. మృదుభాషిణి,ా.ా.ఎ. వరహాల బాబు, ా. జగన్నాధరావు, ఎ. లోవకుమారి, ా. నాయుడులతో పాటు పాఠశాల పచ్చదనం, పరిశుభ్రతకు ప్రత్యేకంగా కృషి చేస్తున్న ఆయా వీ. రాజేశ్వరిని సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై వై తారకేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, మంచి పౌరులను సమాజానికి అందించేందుకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. పోలీసులు--ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత, సామాజిక విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు."ఉపాధ్యాయుడిని గౌరవించడం అంటే భవిష్యత్తును గౌరవించడమే" అని పోలీసులు పేర్కొంటూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

### న్యూ యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి పందిరి రాట



**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 5:** జీవీఎంసీ 12వ వార్డు సెక్టర్ 3 కనకదుర్గ నగర్ లో న్యూ యంగ్ బాయ్స్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పందిరి రాట పూజ కార్యక్రమం చంద్రశేఖర్ మాధవి దంపతులు వేదమంత్రాలు నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపల్లి రామకృష్ణ, కాలనీవాసులు శివ,శ్రీను,సాయిశేఖర్ వినయ్,నాగరాజు,జగదీష్ సురేష్,అనిల్,నూకరాజు రమేష్,తరుణ్,వినోద్ వినయ్,తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ం

## ఓటర్లకు ఓట్లపై అవగాహన సదస్సు

* జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి.
* టిడిపి మండల నాయకులు చెండా బాపూజీ, కొచ్చో కామరాజు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 05.**మండలంలో గల మాకవరం పంచాయతీ కేంద్రంలో ఓటర్లకు ఓట్లపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల నాయకులు చెండా బాపూజీ, కొచ్చో కామరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రక్రియ ద్వారా తెలియజేసి సరిచేసుకోవాలని సూచించారు.

అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు జాబితాలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల జాబితాను పంచాయితీ అధికారి చదివి వినిపించారనీ వారు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను ఆమోదించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెసా ఉపాధ్యక్ష కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు ఎన్ గోపాల్ రావు, రఘు నాథ్, పరుశురాం, పులందర్, గణపతి, బాబురావు, లక్ష్మణ్, గోవిందరాజు, రామదాసు, గున్నయ, రఘుపతి పడాల్, పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయుడు, వీఆర్వో విజయలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఝాన్సీ లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్‌లో అల్లూరి క్రీడాకారుల సత్తా




**9 పతకాలు సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**అమరావతి ఛాంపియన్‌షిప్--2026 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో 4 బంగారు, 5 రజత పతకాలు కలిపి మొత్తం 9 పతకాలు సాధించారు.పతక విజేతలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా గర్వించేలా ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు చదువులోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆర్చరీలో వంతల లలిత్ సాయి తేజ, చిట్టపులి మోహిత్ సాయి, సోడి దేశయ్య, గెమ్మెలి గిరిబాబు బంగారు పతకాలు సాధించగా, చిట్టపులి మోహిత్ సాయి, వంతల లలిత్ సాయి తేజ, కారం సంపత్ కుమార్ దొర, సోడి రామ్ చైతన్య, పారకోటి రాజశేఖర్ రెడ్డి రజత పతకాలు సాధించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ. జగన్మోహన్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి భానుమూర్తి రాజు, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ స్వామి నాయుడు, ఆర్చరీ కోచ్‌లు సూరిబాబు, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

* సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: కలెక్టర్ టి.నిశాంతి
* 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కుమారిపుట్టు గ్రామంలోని ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి. నిశాంతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను మాత్రమే కాకుండా సమాజాన్ని సైతం మార్చగల శక్తిమంతులని కొనియాడారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించే వారు మాత్రమే కాకుండా విద్యార్థులకు మార్గదర్శకులు, ప్రేరణకర్తలు, భవిష్యత్ సమాజ నిర్మాతలని అన్నారు. జిల్లాలో ప్రతిభ కనబరిచిన 70 మంది ఉపాధ్యాయులకు తన చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించడం గర్వంగా ఉందన్నారు.జిల్లాలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 3,803 ఆవాస ప్రాంతాలు, 2,140 రెవెన్యూ గ్రామాలు, 244 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి చిన్నారికి విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలో 2,051 పాఠశాలలు, సుమారు 5,550 మంది ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.




**విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించాలి:**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమన్నారు. విద్యతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు.ఈసారి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఎంపికలో ఎటువంటి సిఫారసులకు తావులేకుండా స్వీయ దరఖాస్తు విధానాన్ని అమలు చేశామని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ సమాన అవకాశం కల్పించి, ప్రత్యేక కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో వారి సేవలను పరిశీలించి, మూల్యాంకనం చేసిన అనంతరం అవార్డు గ్రహీతలను ఎంపిక చేసినట్లు వివరించారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**గురువుల సేవలు వెలకట్టలేనివి:**

రాష్ట్ర జానపద కళల సృజనాత్మక అకాడమీ చైర్మన్ ఒంపూరు గంగులయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శప్రాయులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. తాను కూడా ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించి ఈ స్థాయికి చేరుకున్నానని, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ.. రేపటి పౌరులను తీర్చిదిద్దుతూ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా, వసతి వంటి అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ సామాజిక బాధ్యతతో పనిచేస్తూ విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. భానుమూర్తి రాజు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 70 మందిని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఇతర ప్రముఖులు ఘనంగా సన్మానించి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోనాలి రత్నకుమారి, అదనపు పోలీసు అధికారి వై. శృతి, ఉప సంచాలకులు బి.బి.కె. పరిమిల, ఏపీసీ వి.ఎ. స్వామినాయుడు, సహాయ సంచాలకులు బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, అవార్డు గ్రహీతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 05** ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాజువాక టీడీపీ కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తికి సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలు, విద్యా రంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఉపాధ్యాయులు డి.అశ్విని,బి.రత్న కుమార్,పి.కృష్ణవేణి లను ఎమ్మెల్యే సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు శివప్రసాదరావు,మాజీ కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు,రౌతు శ్రీనివాస్,డైరెక్టర్లు అంగ కృష్ణ,సోర్ణపూడి రాంబాయి,గంధం వెంకటరావు,బలగ బాలు నాయుడు,దాట్ల శ్రీనివాసరాజు,వేంకటేశ్వరరావు,వర్మ,రట్టి వాసు,దశశేద్ర,సింగంపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కూర్మన్న పాలెం: 10 పవర్, సెప్టెంబర్ 05 :**జీవీఎంసీ 85వ వార్డు ఫార్మాసిటీ కాలనీ పరిధి లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం స్కూల్ చైర్మన్ జంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు హాజరయి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినులు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలతో అలరించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారు చెప్పే బోధనలను శ్రద్ధగా గ్రహించి క్రమశిక్షణతో ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని, గొప్ప గొప్ప వారందరూ కూడా అనేక విధాలుగా ఉన్నత స్థానాల్లో ఎదిగిన వాళ్ళు అందరు కూడా ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ఉపాధ్యాయులు చెప్పిన బాటలో పయనించారని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని మేము కూడా ఒకప్పుడు విద్యార్థిగా ఉపాధ్యాయుల దగ్గర చదువుకొని ఈ స్థాయికి ఎదిగామని స్కూల్ కి ఎటువంటి అవసరాలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆ యొక్క సమస్యలన్నీ కూడా పరిష్కరించే మార్గంగా కృషి చేస్తానని అన్నారు. తదనంతరం ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్



సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, 85 వార్డు టిడిపి అధ్యక్షుడు కర్రి దశేంద్ర , 85వ వార్డు మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు, క్లస్టర్ ఇంచార్జ్ కర్రి అప్పలరాజు, జనసేన నాయకులు దాసరి రమేష్, 85వ వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, ఈనాడు శ్రీనివాసరావు ,లేమర్తి మాజీ సర్పంచ్ సిమ్మిటి అర్జున, గాజువాక నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, ఆర్ఇసిఎస్ మాజీ ఉద్యోగి మొల్లి అప్పారావు ,దాసరి శ్రీను కరణం శీను గొల్లవిల్లి సత్య రావు హెచ్ఎం, ప్రసాద్ రత్న కుమార్ , పి ఈ టి అమ్మో పరిమళ, మిగతా ఉపాధ్యాయ , ఉపాధ్యాయునులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎన్నుకునే ఉత్తమ ఉపాధ్యాయుడు

**విజ్ఞాన్ హైస్కూల్‌లో జై భారత్ అసోసియేషన్ వినూత్న కార్యక్రమం**

**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 05:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞాన్ హైస్కూల్, బీసీ రోడ్డులో జై భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించనున్నారు.
సాధారణంగా ఉత్తమ ఉపాధ్యాయులను పెద్దలు, పాఠశాల యాజమాన్యం లేదా వివిధ కమిటీల ద్వారా ఎంపిక చేస్తారు. అయితే దీనికి భిన్నంగా తమకు అత్యుత్తమంగా బోధించే ఉపాధ్యాయుడిని విద్యార్థులే స్వయంగా ఎన్నుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.
పాఠాలను సులభంగా అర్థమయ్యేలా బోధించడం, విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభను ప్రోత్సహించడం, మంచి విలువలను నేర్పడం వంటి అంశాల ఆధారంగా విద్యార్థులు తమకు నచ్చిన ఉత్తమ ఉపాధ్యాయుడిని ఎంపిక చేశారు.గురువు గొప్పతనానికి శిష్యుడి ప్రశంసే అసలైన గుర్తింపు అనే ఆలోచనతో చేపడుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఎంపిక ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా సౌజన్య,మణి, బేగం లను ఘనంగా సత్కరించారువిద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ, గురువు--శిష్యుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ



కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జయ భారత్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ సౌజన్య, ప్రిన్సిపాల్ రమణి జై భారత్ అసోసియేషన్ ప్రతినిధులు అదిల్, తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మాడగడ ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాంల పంపిణీ



**అరకులోయ, పెన్ పవర్ సెప్టెంబర్ 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాంలను పంపిణీ చేశారు. సుమారు 40 మంది ఆటో డ్రైవర్లకు టీడీపీ తెలుగు యువత అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ధనయాంకి రమేష్ ఆధ్వర్యంలో శనివారం మాడగడలో యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ యూనిఫాంలు అందజేసిన ధనయాంకి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక ప్రాంతంలో సేవలందిస్తున్న ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. మాజీ వార్డు సభ్యులు వి.దేవిడ్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, డి చిన్నబాబు,విలన్, సభ్యులు కాశి, రమేష్, రామకృష్ణ బాబురావు, ఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.ం

## ఇంటింటికీ తెలుగుదేశం'ను 86వ వార్డు లో మోత మోగించారు- నల్లూరు



**కూర్మన్నపాలెం :పెన్ పవర్, సెప్టెంబర్ 05:**తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని 86వ వార్డులో నూరు శాతం పూర్తి చేసిన సందర్భంగా ముఖ్య నాయకులు,కార్యకర్తలతో వార్డు కార్యాలయంలో విజయవంత సభను ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు తమ భుజస్కంధాలపై వేసుకొని అద్భుతంగా విజయవంతం చేశారని, ఊహించని రీతిలో మోత మోగించారని తెలిపారు . ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం నాది అనే ఆత్మీయ భావనతో కష్టపడి పనిచేశారని, వారి క్రమశిక్షణను, ఉత్సాహాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.
ముఖ్యంగా క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు అత్యంత వేగంతో ముందుకు నడిచారని . వీరికి తోడుగా ముఖ్య కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు అందరూ ఒకే కుటుంబంలా మమేకమై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారన్నారు.
పార్టీ అధిష్టానం ఆదేశాలు ఇవ్వగానే తక్షణమే స్పందించి, రాత్రింబవళ్లు శ్రమించిన వార్డు నాయకులకు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు, బూత్ కన్వీనర్లకు మరియు అనుబంధ రంగాల ప్రతి ఒక్క ప్రతినిధికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో, ఇదే స్ఫూర్తితో అందరం కలిసిమెలిసి ముందుకు సాగి పార్టీకి మరింత ఘన విజయాన్ని చేకూర్చాలని కోరారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వేగుంట శ్రీనివాస్, వార్డు పరిశీలకులు రాజాన రాజు, వైస్ ప్రెసిడెంట్ కోర్లాన రమేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మానాపురం గణపతి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగార్జున వెంకటేష్ బీసీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య,యూనిట్ ఇంచార్జ్ సాగి శ్రీను, బూత్ కన్వీనర్లు రమణారావు శ్రీనివాస్ కుమార్,గోవింద్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో సెప్టెంబర్ 7న ప్రత్యేక పీజీఆర్ఎస్

**ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి**



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**రింతాడ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రింతాడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ, గృహ నిర్మాణం, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యం, నీటిపారుదల, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి, గృహాలు, రెవెన్యూ తదితర సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజాప్రతినిధులు, పీసా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అరుణ్ కుమార్ కోరారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం




**ముంచంగిపుట్టు మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు.**

**మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 05.**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ముంచంగిపుట్టు మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ టీ నిశాంతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నట్లు ముంచంగిపుట్టు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పనసపుట్టు ఉపాధ్యాయురాలు జె చిన్న తల్లి, బంగారుపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పి పుణ్య కుమారి, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల1 ముంచంగిపుట్టు, ప్రధాన ఉపాధ్యాయుడు పి మహేంద్ర, దోడిపుట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ రామారావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బోండాపుట్ ఉపాధ్యాయుడు జి కామేశ్వరరావులకు జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం, మొమెంటు, మెడల్, శాలువతో సత్కరించారు. ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు మండల, జిల్లా అధికారులనుండి, జిల్లా వాసుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది తరగతి గదే.....

- ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది.....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ సత్యనారాయణ......

**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 5):**ఉపాధ్యాయుడు అనేది అత్యంత గౌరవప్రదమైన వృత్తి అని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కర్రెక్ట్ సత్యనారాయణ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా,వారి వ్యక్తిత్వ వికాసానికి,భవిష్యత్తు నిర్మాణానికి మార్గదర్శకులుగా నిలుస్తారని పేర్కొన్నారు.మండల కేంద్రమైన నాతవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ, కామిరెడ్డి వరహాలు బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ సత్యనారాయణ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో విస్తృతంగా ఉండేదన్నారు. ఒకప్పుడు గ్రామంలో విద్య, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక అంశాల్లో ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విద్యా సౌకర్యాలు విస్తరించినప్పటికీ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిర్ణయాత్మక పాత్ర మాత్రం మారలేదని అన్నారు."దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది" అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక దశలో గురువు ప్రభావం ఉంటుందని, మనమందరం గురువుల వద్ద విద్యను అభ్యసించి ఎదిగిన వారమేనని అన్నారు.ఒక వ్యక్తి భవిష్యత్తును నిర్మించడంలో, మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని సత్యనారాయణ తెలిపారు. తల్లిదండ్రులు, సమాజం ప్రభావం ఉన్నప్పటికీ వ్యక్తిత్వ వికాసంపై గురువు చూపే ప్రభావానికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో
ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,టిడిపి యువనేత, ఎన్నారై శెట్టి సతీష్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,టిడిపి మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు శెట్టి లోవ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది, స్థానిక ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.




## 87వ వార్డు లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**కూర్మన్న పాలెం: పెన్ పవర్, సెప్టెంబర్ 05:**జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో లక్ష్మీపురంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో వారు చేసిన అభివృద్ధి మరియు ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. అదేవిధంగా వార్డులో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, ప్రగడ దానయ్య,శిరసపల్లి బాబురావు,సన్యాసిరావు,అశోక్ రాజు, చిట్టీ బాబు,వెంకటేష్, శ్రీను, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఏరో ఎక్స్‌ప్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

**విమాన ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి: ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు**




**ములగాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 05 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఏపీఎస్‌ఆర్టీసీ నిర్వహిస్తున్న ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని విశాఖపట్నం రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు తెలిపారు.శనివారం గాజువాక డిపోను సందర్శించిన ఆయన, పాత గాజువాక నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు నడుస్తున్న ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులను తనిఖీ చేశారు. పాత గాజువాక నుంచి ఎన్ఏడీ, మద్దిలపాలెం హైవే మీదుగా విమానాశ్రయానికి 10 బస్సులు, అలాగే పాత గాజువాక నుంచి సింధియా, రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్, ఆర్కే బీచ్ మీదుగా విమానాశ్రయానికి మరో 10 బస్సులు నడుస్తు న్నాయని తెలిపారు.నిర్దేశిత వేళల్లో ఈ బస్సులు గమ్యస్థా నానికి చేరుకునేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతుందని, ప్రయాణికులు బస్సుల రాకపోకల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ వెహికల్ ట్రాకింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని సూచిం చారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఎస్‌ఆర్టీసీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సుల సమయాలను తెలుసుకోవచ్చున్నారు. బస్సుల సమయ వివరాలు గూగుల్‌లో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.
ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులకు రోజురోజుకూ ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతోందని, ప్రస్తుతం సుమారు 40 శాతం వరకు ఆక్యుపెన్సీ పెరుగుదల నమోదవుతోందని అప్పలనాయుడు వెల్లడించారు. విమాన ప్రయాణికులు ఈ ప్రజా రవాణా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఆన్‌కాల్ డ్రైవర్లకు అవకాశాలు
విశాఖ జిల్లాలో ఏపీఎస్‌ఆర్టీసీకి ఆన్‌కాల్ డ్రైవర్ల అవసరం ఉందని ఆర్ఎం తెలిపారు. డ్రైవర్ వృత్తిపై ఆసక్తి ఉన్న వారు తమకు సమీపంలోని డిపో మేనేజర్‌ను సంప్రదించవచ్చు న్నారు. కనీసం రెండు సంవత్సరాల హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెకానికల్ ఇంజనీర్ ఏ. గంగాధర్, గాజువాక డిపో మేనేజర్ మల్లేశ్వరరావు, గ్రీన్‌సెల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, గ్రీన్‌సెల్ డైరెక్టర్ హరి, ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం




**జి.మాడుగుల. పెన్ పవర్. సెప్టెంబర్ (5)** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాధికారులు సీహెచ్ బాబూరావు, కె.వి. రమణమూర్తి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం జి.మాడుగుల మండలంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓలు బాబూరావు, రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిలో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర విశేషమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.
విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన కె. కాంతారావు, ఎం.వి. రమణనాయుడు, కె. మత్స్యరాజు, ఎం. ప్రసాదరావు, టి. స్వర్ణమంజుల, ఎస్. రత్నకుమారి, ఎ. రామచంద్రుడు, టి. దామోదరం, కె. గణేష్‌కుమార్, అప్పల ఆనంద్‌లను ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆర్. జగన్మోహన్‌రావు, కె. కాంతారావు, ఎం. ప్రసాదరావు, కె. డెముల్లునాయుడు, కె. రాంబాబు, కె. నారాయణరావు, అనసూయ, డి. కృష్ణమూర్తి, టి. రామస్వామి, ఎం. మత్స్యరాజు, కె. కోటేశ్వరరావు, ధనంజయ తదితరులతో పాటు ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం





**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**ధర్మవరంలోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కృష్ణాష్టమి, ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఉట్టి కొట్టడం అనే కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. శ్రీకృష్ణ, గోపికల వేషధారణ కలిగిన చిన్నారుల వస్త్రాలంకరణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని యొక్క ప్రాముఖ్యతను కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపల్ పద్మ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలు విద్యార్థుల జీవితంలో ఎంత ప్రముఖ పాత్రను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను వివరించడంతో పాటు, భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం, విద్యారంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల ప్రాముఖ్యత గురించి వివరించారు. గురువులను గౌరవించడం, వారి మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

## మదర్ తెరిసా ఆదర్శం




**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 5;** తోటి వారి పట్ల ప్రేమ ,దయాగుణం కలిగి ఉండి మదర్ తెరిసా ఆమె సేవలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కురం ప్రసాదు అన్నారు. శనివారం మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట లో ఉన్న సేవాసదనం ఆశ్రమ నిర్వాహకుల కోరిక మేరకు స్టీల్ గ్యాస్ స్టవ్ మరియు స్టీల్ గిన్నెలను, బేసిళ్లను అందించడం జరిగిందని తెలిపారు. తన కుమార్తెల పుట్టినరోజు సందర్భంగా గతంలో జంగారెడ్డిగూడెం లోని అనాథ ఆశ్రమలకు కూడా తన వంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది .ఎవరికైనా సహాయం చేయాలి అంటే నేను ఉన్న అంటూ కురం ప్రసాదు ముందు ఉంటాడు అని పలువురు ప్రశంసిస్తుంటారు. వృద్ధాశ్రమకు తన వంతు సహాయం చేసినందుకు ఆశ్రమ నిర్వాహకులు కురం ప్రసాదని భవిష్యత్తులో మరింత మందికి సేవ చేయాలని దేవుడు చల్లగా చూడాలని దీవించారు.

## ప్రధాన రహదారులు దిగ్బంధం చేస్తే చర్యలు తప్పవు.. ఎస్సై ఎల్. శ్రీను నాయక్



**సీతానగరం, పెన్ పవర్, సెప్టెంబర్:05**:సీతానగరం నుండి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డుపై నే ప్రైవేటు కార్యక్రమాలు చేసిన వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటామని సీతానగరం, ఎస్సై ఎల్. శ్రీను నాయక్ స్పష్టం చేశారు. శనివారం తమ సిబ్బందితో కలిసి రోడ్డు ప్రక్కనే ఇసుక రాళ్లు ఇనుము ఇటుక టెంట్ సామాగ్రిని గుట్టలుగా ఉంచిన వారిపై గ్రామపంచాయతీల ద్వారా నోటీసులు జారీ చేశారు. నాలుగు లైన్ల ఈ రహదారి ఇష్టారాజ్యంగా కొంతమంది ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రోడ్డుపై దిగ్బంధం చేసి శిబిరాలు భోజనాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. అదేవిధంగా సీతానగరం నుండి రాజమహేంద్రవరం వరకు రోడ్లు బ్లాక్ చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై ఎల్. శ్రీను నాయక్ తెలిపారు. నోటీసులు తీసుకున్న వారంతా ఆయా గ్రామాల్లో సామాగ్రి పెట్టిన వారందరికీ ఇప్పటికే పోలీస్ సిబ్బందితో సమాచారం అందించామని తెలిపారు.

## జువ్విగూడెంలో ఘనంగా పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభోత్సవం



**చింతూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 5:**జువ్విగూడెం గ్రామంలో పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ హాజరై రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుస్తక నిక్షిప్త కేంద్రం అభివృద్ధి కోసం ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్ రూ.20,000 విలువైన చెక్కును అందజేశారు. అలాగే జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక నిక్షిప్త కేంద్రం పక్కనే ఉన్న పాఠశాల చుట్టూ రూ.12,500 వ్యయంతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, యువత మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువతకు పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారిలో పఠనాసక్తిని పెంపొందించవచ్చని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతూరు గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్, లైబ్రేరియన్ మంగేటి గంధరాజులు, ఎంపీడీవో శ్రీనివాస్ దొర, వీఆర్‌పురం సబ్‌స్టాఫ్ సత్యారపు నాగరాజు, కుంజా శ్రీను, కుంజా బాలకృష్ణ, బొక్కిలి రాంబాబు, పసుపులేటి సల్మాన్ రాజు, జనసేన నాయకులు ముర్రం నాగయ్య, కుంజా రమేష్, కుంజా ఏసుబాబు, ముర్రం రాజు, ముర్రం అర్జున్, మడకం నరేష్, కారం వినోద్ కార్యక్రమంలో పాల్గొని పుస్తక నిక్షిప్త కేంద్రం ఏర్పాటును అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు విద్య, పఠన వాతావరణాన్ని కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని వారు ఆకాంక్షించారు.




## అంగన్వాడీ అంటే ఇలా ఉండాలి! పిల్లలను ఆడిస్తున్నరు కార్యకర్త మైథిలి.






**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 05:**–తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో కార్యాకర్త పిల్లలకు ఆటపాటల తో విద్యాబోధన చేస్తూ, కేంద్రాన్ని చక్కగా నిర్వహిస్తున్నరు. అంగన్వాడీ అంటే ఇలా ఉండాలి! పిల్లలతో ఆటపాటలు ఆడిస్తున్నరు కార్యకర్త మైథిలి.
కోరుకోండ ఐ సి డి ఎస్ పరిధిలోని గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామం లోని జిల్లాపరిషత్ హైస్కూల్ సమీపంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోని కార్యకర్త బత్తిన చిరంజీవి మైథిలి కేవలం తన ఆటపాటలతో చిన్నారులను ఆహ్వానింపచేస్తూ ఆటలాడించడం చిన్నారుల తల్లిదండ్రులను ఆకర్షింపజేసింది. కేంద్రాన్ని పరిశుభ్రంగా, రంగురంగుల బొమ్మలతో, అక్షరాలతో అందంగా తీర్చిదిద్దారు.
పిల్లలకు అక్షరాభ్యాసం, లెక్కలు, ఆటలతో పాటు మంచి అలవాట్లు కూడా నేర్పిస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు కూడా సంతోషంగా తమ పిల్లలను అంగన్వాడీకి పంపిస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు మల్లమ్మ దేవి ని సన్మానించిన జిల్లా కలెక్టర్



**వై. రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**మండలం లో దాలిపాడు ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల లో సోషల్ టీచర్ గా పని చేస్తున్న శ్రీమతి రేవుల మల్లమ్మ దేవి ని పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం జరిగిందని ఎంఈఓ2 జోగేశ్వరరావు తెలిపారు.
మండలంలో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, ముగ్గురు ఎస్జీటీలు ఉత్తమ ఉపాధ్యాయులయ ఎంపికయ్యారని తెలిపారు. వీరందరిని శనివారం కే దినేష్ కుమార్ శాలువ, పూల దండలతో సన్మానించారని తెలిపారు. దాలిపాడు ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులు రాలిగా ఎంపిక కావడం శుభదాయకమని తోటి ఉపాధ్యాయులు కొనియాడారు.

## బయ్యవరం భూములను పరిశీలించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**తాళ్లపూడి మండలంలోని తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలో ఉన్న పొలాలను పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా గుర్తించేందుకు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీఓ కె.ఆనందరావు శుక్రవారం సంయుక్తంగా స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలో ఉన్న భూముల్లో పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, రైతులకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, అనపర్తి ప్రసాద్, సర్వేయర్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com